RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి04 పేజీలు08 గురువారం 19 జూన్ 2025

## స్థానిక సంస్థల ఎన్నికలు అడ్డుకుంటాం



మన సాక్షి గొంతుక డెస్క్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాకే పంచాయితీ ఎన్నికలకు వెళ్లాలని, లేని పక్షంలో ఎన్నికలను అడ్డుకుంటామని కాంగ్రెస్ సర్కారుకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అల్టిమేటం జారీ చేశారు. ప్రతీ వార్డులో తాము వందల నామినేషన్లు వేస్తామని, బీసీ రిజర్వేషన్లకు సీఎం రేవంత్ రెడ్డి అనుమతి తీసుకొని వస్తేనే నామినేషన్ వేయనిస్తామని తెలిపారు.

## నాలుగు ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ



మన సాక్షి గొంతుక డెస్క్ వానాకాలం సీజన్ కు రైతు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా నిధుల విడుదల కొనసాగుతోంది. ఇప్పటి వరకు 3 ఎకరాల భూమి ఉన్న రైతులకు బ్యాంక్ ఖాతాల్లో నిధులు జమ చేయగా ఇవాళ 4 ఎకరాలకు వరకు భూమి కలిగిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.



## అమిత్ షాతో నారా లోకేష్ భేటీ

మన సాక్షి గొంతుక డెస్క్ ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా గడపుతున్నారు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్.. ఇక, ఈ పర్యటనలో భాగంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు..యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అమిత్ షాకు అందజేశారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్ ను అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు

## సీఎం రేవంత్ ను పొగిడిన బీజేపీ ఎమ్మెల్యే



మన సాక్షి గొంతుక డెస్క్ బీజేపీకి చెందిన కీలక నేత, గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ కూడా రేవంత్ ను ఆకాశానికెత్తేశారు. దేశంలోనే రేవంత్ రెండో అత్యుత్తమ ముఖ్యమంత్రి అంటూ రాజా సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే రేవంత్ చర్యలను ఆకాశానికెత్తేస్తూ రాజా సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీలో అభివృద్ధి, సంక్షేమం పక్కకుపోయి.. రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుంది. అందుకు నిదర్శనం నాగమల్లేశ్వరావు ఘటనే అన్నారు. రెంటపాళ్ల నా పర్యటన అందుకు కారణం అన్నారు జగన్.. ఇక, నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యపై వివరిస్తూ.. రెంటపాళ్లలో నాగమల్లేశ్వరావు వైసీపీ నాయకుడు.. గ్రామ ఉప సర్పంచ్.. పోలింగ్ రోజునుంచి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేశారు. వారికి అనుకూలంగా వున్నవారికి పోస్టింగ్ ఇప్పించుకున్నారు.. 2024 జూన్ లో కౌంటింగ్ రోజున తప్పుడు ఆరోపణలు చేసి నాగమల్లేశ్వరావు ను స్టేషన్ కు తీసుకెళ్ళారు.. ఫలితాలు వచ్చాక నాగమల్లేశ్వరావును ఊర్లోకి రావడానికి వీల్లేదని సీఐ రాజేష్ చెప్పారు.. కాల్చి చంపుతామని బెదిరించారు.. జూన్ 5 వరకూ స్టేషన్ లో ఉంచి అవమానించారు, బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు.





## కేసీఆర్, జగన్ నాపై కుట్ర చేశారు

మన సాక్షి గొంతుక డెస్క్ ఫోన్ ట్యాపింగ్ గత ప్రభుత్వం చేసింది. తెలంగాణలో కేసీఆర్, ఏపీలో జగన్ ఈ ఫోన్ ట్యాపింగ్ లకు పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు.నా ఫోన్, నా భర్త ఫోన్, నా దగ్గరి వాళ్ళ ఫోన్లు లు ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ అయ్యింది అనేది ముమ్మాటికి పచ్చి నిజం. ఆనాడు కేసీఆర్, జగన్ మధ్య మంచి అవినాభావ సంబంధం ఉండేది. ఒకరికి ఒకరు అన్నట్లుగా ఉండేవాళ్ళు, వీళ్ల సంబంధం ముందు రక్త సంబంధం చిన్నబోయిందని పీసీసీ అధ్యక్షురాలు ఆరోపించారు.




## 3వేలకే ఏడాదంత ట్రిప్స్

మన సాక్షి గొంతుక డెస్క్ ఆగస్టు 15, 2025 నుంచి వార్షికంగా ఫాస్టాగ్ పాస్ కోసం రూ.3వేలు చెల్లిస్తే 200 ట్రిప్స్ ప్రయాణించవచ్చని గడ్కరీ వెల్లడించారు. ఫాస్టాగ్ నాన్ కమర్షియల్ వానహాలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేశారు కేంద్ర మంత్రి. దీని కింద జీపులు, కార్లు, వ్యాన్ల యజమానులు తమ ప్రయాణాల కోసం వార్షిక పాస్ సౌకర్యాన్ని తక్కువ ఖర్చులో వినియోగించుకోవచ్చు. దీని వ్యాలిడిటీ కొన్నప్పటి నుంచి ఏడాది లేదా 200 ట్రిప్స్ ఏది ముందుగా పూర్తయితే దానిని రవాణా శాఖ పరిగణలోకి తీసుకుంటుందని గడ్కరీ చెప్పారు.

## మీది ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం

### ఆసియాలో తొలి గూగుల్ సేఫ్టీ సెంటర్..



మన సాక్షి గొంతుక డెస్క్ మీది ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వంఅని,గూగుల్ ప్రారంభించినప్పటి నుంచి ప్రపంచం మారిపోయిందని సీఎం అన్నారు. నేడు, మన జీవితాలు పూర్తిగా డిజిటల్ మారాయి. మనం గోప్యత, భద్రత గురించి నేడు ఆందోళన చెందుతున్నాం. మన ఆర్థిక వ్యవస్థ, మన ప్రభుత్వం, మన జీవితాలు డిజిటల్ గా మారాయి. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లు అని మనం మరింత అభివృద్ధి చెందుతామని అన్నారు. అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ ఈ సైబర్-సెక్యూరిటీ హబ్‌ను ఉపయోగిస్తున్నందుకు నేను గర్విస్తున్నానన్నారు. ఈ కేంద్రం నైపుణ్య అభివృద్ధి పై దృష్టి పెట్టడం ఉపాధిని సృష్టించి దేశం సైబర్ భద్రతా సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు.



## సద్దలోని పల్లి గ్రామంలో ఆశ కార్యకర్త జయమ్మ.ఆరోగ్య చిట్కాలపై అవగాహన,

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 18 (మన సాక్షి గొంతుక)జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో ఆశ కార్యకర్త జయమ్మ ఇల్లు ఇల్లు తిరిగి ఆరోగ్య చిట్కాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. అలాగే ఈ వానాకాల సీజన్లోజలుబు,దగ్గు,జ్వరాలు,మరియు ఇతరత్రా వాటిపై మీరు జాగ్రత్త ఉండాలి అన్నారు. ఎప్పుడైతే మీకు ఆరోగ్య స్థితి నిరాశంగా అనిపిస్తుందో మీకు అప్పుడు తొందరగా మాత్రాలు వాడండి అని అన్నారు. ప్రతి ఇంట్లో చిన్న పిల్లల ఉన్నట్లు అయితే ప్రతివారు జాగ్రత్తలు ప్రతి తల్లి ఉండాలి, అంటూ..తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గాయాలకు సంబంధించిన మాత్రలు మరియు ఓ ఆర్ ఎస్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

## పార్థివ దేహాలకు పూలమాల వేసి,నివాళులర్పించిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 18(మన సాక్షి గొంతుక) గద్వాల నియోజకవర్గం గట్టు మండలం ఇందువాసి గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సంఘం మాజీ మండల అధ్యక్షుడు ఇందువాసి లక్ష్మయ్య శెట్టి మరియు గట్టు మండల కేంద్రానికి చెందిన బల్ల నరసింహులు అనారోగ్యాలతో మృతిచెందారు.. వెంటనే విషయం తెలుసుకొని లివారి స్వగృహాలకి వెళ్లి, వారి యొక్క భౌతిక కాయాలకు పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట,నూర్ పాషా,ఎస్.రాము నాయుడు,కంగారు తిమ్మప్ప,రోల్లి కృష్ణ,పిల్లి తిమ్మప్ప,జమ్మన్న,నాగరాజు,గంగన్న,జక్కాల్ ముని,జక్కి ఆంజనేయులు,మీదింటి కృష్ణ,వీరేష్,లోకేష్,.రాజు,నల్లగట్టు రాముడు మరియు తదితరులు ఉన్నారు.

## మృతుడికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన... మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



ఖిల్లా గణపూర్ మండల్ ( మన సాక్షి గొంతుక ): జూన్ 18

వనపర్తి పట్టణం శ్రీనివాసపురం 8వ, వార్డ్ కు చెందిన మాజీ సర్పంచ్ కీ" శే. ఉమ్మల శాంతయ్య గారు అనారోగ్యంతో మరణించారు. ఇట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి భౌతికకాయాన్నికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియ జేసిన లిమాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి వెంట జిల్లా గొర్లకాపర్ల సంఘం అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్ బీ ఆర్ ఎస్ రైతు సమితి అధ్యక్షుడు దేవర్ల నరసింహ, పసుల బాలకృష్ణ, సిరువాటి శంకర్, బాబు నాయక్, సిరువాటి కృష్ణయ్య , సేవ్య నాయక్, అశ్వ వెంకటేష్, పసుల భరత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతి సి.ఎం.ఆర్.ఎఫ్. పథకం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

(మన సాక్షి గొంతుక) జూన్ 18 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధికుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం 129వ డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీకి చెందిన రామచందర్ గారు, వయసు - 57, తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతుండగా, మెరుగైన వైద్య చికిత్స కోసం వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సంప్రదించారు. ప్రజా సంక్షేమాన్ని ప్రథమ ప్రాముఖ్యతగా తీసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.2 లక్షల ఆర్థిక



సహాయాన్ని మంజూరు చేయించగా, స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణఎల్.ఓ.సి.చెక్కును లబ్ధిదారుడు రామచందర్ కుటుంబానికి చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అవసరమైన, అర్హులైన ప్రతీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలనే లక్ష్యంతో సి.ఎం.ఆర్.ఎఫ్. పథకం అమలవుతోందని, నిత్యం ప్రజల పక్షాన నిలబడి పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే నాయకుడు మా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అర్హులైన ప్రతీ ఒక్క నిరుపేద సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎండీ సిద్దిక్, నాయకులు చెక్కా సురేష్, హెచ్.ఎ.ఎల్. బషీర్ తదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన ప్రధాన హామీని నిలబెట్టుకోవాలి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 18 హైదరాబాద్ తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో హామీ ఇచ్చి ఉన్నారని అందువల్ల 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం0 స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు బుధవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో.... కేంద్ర ప్రభుత్వానికి కులగణన పై చిత్తశుద్ధి ఉంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లుకు ఆమోదం తెలపాలని, 42 శాతం రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉన్నందున, ఇక ఎట్టి పరిస్థితుల్లోనూ బీసీ రిజర్వేషన్లు తేలకపోయినప్పటికీ పార్టీ పరంగా 42 శాతం బీసీ రిజర్వ్ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో ముందుకు వెళ్లాలని రేవంత్ ప్రభుత్వం సిద్ధమవుతుందని కోర్టు తీర్పు కోసం చూస్తే మరింత జాప్యం అవుతుంది కాబట్టి ఎన్నికలకే మొగ్గు చూపుతున్నట్టు వార్త కథనాలు వస్తున్నాయని, పార్టీ పరంగా 42 శాతం బీసీలకు ఇస్తే ఒరిగేది ఏముందని అన్ని పార్టీలు 42 శాతం బీసీలకి ఇస్తే ఎవరో ఒక బీసీ గెలుస్తారు కానీ కేవలం ఒక పార్టీ బీసీకి ఇస్తే ఇతర రాజకీయ పార్టీలు డబ్బున్న అగ్రవర్ణాలకు టికెట్లు ఇచ్చి నిరుపేద గా జీవిస్తున్న బీసీలను ఎన్నికల్లో ఓడిస్తారని, కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీలకు ఇస్తామని ప్రకటిస్తే చట్టబద్ధంగా బీసీలు పొందుతున్న ఇప్పుడున్న 23%రిజర్వేషన్ కూడా కోల్పోవలసిన పరిస్థితి ఆయన అన్నారు,తెలంగాణ అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లు ఆమోదించారు తప్ప మిగతాప్రక్రియనుకొనసాగించలేకపోయారని అఖిలపక్ష బృందాన్ని ప్రధాని వద్దకు మరియు రాష్ట్రపతి వద్దకు తీసుకువెళ్లి వారిని కలిసి షెడ్యూల్ నైన్ లో రిజర్వేషన్ బిల్లు చేర్పించేలా ఒత్తిడి చేయలేకపోయారని, 73, 74 రాజ్యాంగ సవరణ చేసినప్పుడు ఆర్టికల్ 243- డి6 ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందన్న విషయాన్ని రేవంత్ ప్రభుత్వం గుర్తించాలని ఎట్టి పరిస్థితులలో బీసీలను మోసం చేయడం తగదని 42 శాతం రిజర్వేషన్ ప్రకటించాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని ఆయన కోరారు

## చిత్తరమ్మ బస్తి సమస్యలపై బిజెపి సీనియర్ నేత కుడికల ఆదినారాయణ కు వినతిపత్రం..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 18 హైదరాబాద్ బాలానగర్ లో గల చిత్తరమ్మ బస్తి సమస్యలపై కాలనీవాసులు బిజెపి సీనియర్ నేత కుడికల ఆదినారాయణ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అప్పటి నుంచి అభివృద్ధి విషయంలో వెనకడుగు వేస్తున్నారని ఆయన అన్నారు. కాలనీలో చెత్తాచెదారం వాటర్ సమస్య అధికంగా ఉందని కాలనీ వాసులు తనతో మొరపెట్టుకున్నారని. ఆదినారాయణ అన్నారు. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. అలాగే కేంద్రమంత్రి బిజెపి సీనియర్ నేత కిషన్ రెడ్డి దృష్టికి కూడా బాలానగర్ లో గల ప్రతి కాలనీ సమస్యలను తీసుకెళ్లి సమస్య ప్రయత్నం దిశగా ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మొర అశోక్ నరసింహ నాగరాజ్ శేఖర్ అశోక్ తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## సుగుర్ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన...





ఖిల్లా ఘనపూర్ మండల్ (మన సాక్షి గొంతుక ): జూన్ 18 పేదింటి కళ నెరవేర్చడమే లక్ష్యంగా పని చేసే కాంగ్రెస్ ప్రభుత్వం సుగూర్ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. ఇండ్ల మంజూరు కు కృషి చేసిన %మీూా% మేఘా రెడ్డి కి ధన్యవాదములు ఇందులో భాగంగా ఈ రోజు పలువురు లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరసింహ నాయుడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు బాలయ్య పంచాయతి సెక్రటరీ శ్యామ్ సుందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుచ్చన్న అయ్యలు , మన్యం యాదవ్, గుణమోని స్వామి, ఆంజనేయులు, మంగలి జయన్న,బాలయ్య, భాస్కర్, ఎల్లయ్య, అన్వేష్, అశోక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ రాఘవ బంగారు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే.

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 18 (మన సాక్షి గొంతుక)గద్వాల జిల్లా కేంద్రంలోని 7వ వార్డ్ దౌదర్ పల్లి లో జర్నలిస్ట్ రాఘవ బంగారు తండ్రి కొండపల్లి బోర్సగారి తెలుగు నాగన్న మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న నేడు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రాఘవ బంగారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే గారి వెంటనే జిల్లా సీనియర్ నేత జి వేణుగోపాల, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు,మాజీ కౌన్సిలర్స్ దౌలు, శ్రీను ముదిరాజ్, నాయకులు దౌలత్, వీరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయికి ఎంపిక స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 18 (మన సాక్షి గొంతుక)మల్దకల్ నందు నేడు తెలంగాణ ప్రభుత్వ క్రీడ పాఠశాలలో ఎంపికలలో భాగంగా మల్దకల్ మండల స్థాయి నుంచి 9 మంది విద్యార్థినీ విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది.జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి జి సురేష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి సురేష్ జోగులాంబ గద్వాల జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ జితేందర్ ,ఫిజికల్ డైరెక్టర్లు రజనీకాంత్ ,రత్నమాల ,సుహాసిని ,ఆనంద్ , ఫుట్బాల్ కోచ్ విజయ్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, లక్ష్మి, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## మేఘన్న అభయస్తం భరోసా మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం...



ఖిల్లా ఘనపూర్ మండల్ (మన సాక్షి గొంతుక :జూన్ 18వనపర్తి జిల్లా కేంద్రంలో బిలిశ్రీనివాసపురం 8 వ వార్డు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరణించిన ఉమ్మల్ల శాంతన్న గారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో శ్రీనివాసపురం 8వ వార్డుకు చెందిన ఉమ్మల్ల శాంతన్న గారు ఈరోజు మరణించడం జరిగింది స్థానిక మాజీ కౌన్సిలర్ విభూతి నారాయణ వనపర్తి ఎం ఎల్ ఏ తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. మాజీ ఎంపీపీ పద్మమ్మ వెంకటయ్య యాదవ్ ,మాజీ ఎంపిటిసి బొంగిని శివ ,మాజీ కౌన్సిలర్స్ జంపన్న యాదవ్, భాషా నాయక్ ,రవి యాదవ్, ఉమ్మల్ల రాములు, చీర్ల రాములు ,రాములు యాదవ్ ,చీర్ల అంజి, మసికొండ ,పోలికల బాలస్వామి, పీరు నాయక్, ఉమ్మల్ల చంద్రయ్య, పసుపుల సురేష్ దేవర్ల తిరుపతయ్య అందరూ కలిసి మరణించిన ఉమ్మల్ల శాంతన్న గారి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది

## పొగాకు బేళ్లను సందర్శించిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



గద్వాల్ జిల్లా ప్రకృతి విజయభాస్కర్ జూన్ 18 (మన సాక్షి గొంతుక)గద్వాల నియోజకవర్గం గట్టు మండలం మిట్టదొడ్డి,చాగదోన,ముచ్చోనిపల్లి,తుమ్మలపల్లె గ్రామాలకు చెందిన దాదాపు 80 మంది రైతుల 1000-1100 ల పొగాకు బేళ్లను గత 2 నెలల నుంచి కంపెనీ వారు కొనకపోవడంతో,రైతుల ద్వారా వెంటనే విషయం తెలుసుకొని మిట్టదొడ్డి ఆశ్రమం దగ్గరకు వెళ్ళి,రైతులు పార్టీ నాయకులతో కలిసి, బాసు హనుమంతు నాయుడు సందర్శించారు.అక్కడే కంపెనీ యజమాని సునీల్ గారితో చారవాణి ద్వారా మాట్లాడి వెంటనే పొగాకు బేళ్ల కొనుగోలు చేయాలని సూచించారు.వెంటనే లికంపెనీ వారు స్పందిస్తూ మీ సూచన మేరకు తప్పకుండా 10-15 రోజుల్లో కొనుగోలు చేస్తామని తెలిపారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రైతులు పండించిన పొగాకు పంట ను గత రెండు నెలల నుంచి కంపెనీ వారు కొనకపోవడం ఏమిటిఅని ప్రశ్నించారు....కంపెనీలు, వ్యాపారులు,దళారులు అంతా కలిసి రైతులను నిండా ముంచేస్తున్నారు అని మండిపడ్డారు...10-15 రోజుల్లో పొగాకు బేళ్లను కొనుగోలు చేయకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున కంపెనీ ఎదుట నిరసన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎల్లందొడ్డి రాజు నాయుడు,మద్దిలేటి,%నతీ% రాజు,నల్లగట్టు రాముడు,ఈరన్న,ఉరుకుందు,నరసింహులు,గోవిందు,వినోద్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



### బివిస్పీ గద్వాల్ మండల అధ్యక్షులుగా గుర్రం గడ్డ శివ ను నియమించిన.బహుజన సమాజ్ పార్టీ

### గద్వాల్ నియోజకవర్గం అధ్యక్షులు బండారి రాజు

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 18 (మన సాక్షి గొంతుక)బీఎస్పీ నియోజకవర్గం అధ్యక్షులు బండారి %వా% రాజు మాట్లాడుతూ..బహుజనులకు రాజ్యాధికారం కోసం కొట్లాడే పార్టీ ఏదయినా ఉంది అంటే అది కేవలం బహుజన సమాజ్ పార్టీ మాత్రమే అని అన్నారు, ఎస్సీ,ఎస్టీ,బీసీలు, మైనార్టీలు, అగ్రకుల ఆధిపత్య పార్టీల జెండాలు మోయడం బంద్ చేసి, బహుజన సమాజ్ పార్టీలో చేరి మహనీయుల ఆశయాల కోసం పోరాటం చేద్దాం రండి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో బివిస్పీ దరూర్ మండలం ప్రధాన కార్యదర్శి దేవన్న, వరుణ్ పాల్గొన్నారు

## హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు

### ఎర్ర మట్టి వీధి బోయ పాలెం నరసింహులు పెద్ద కుమారుడు,



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 18 (మనస్సాక్షి గొంతుక)రాజ్ కుమార్ ఈ సంవత్సరం జనవరి నెలలో జరిగిన జాతీయ స్థాయి సీనియర్ టైక్వాండో ఛాంపియన్ షిప్ లో ప్రతిభ చాటి బంగారు పతకం సాధించిన ఎర్రమట్టి వీధికి చెందిన బోయపాలెం నరసింహులు పెద్ద కుమారుడు రాజ్ కుమార్ గద్వాల జిల్లా క్రీడాకారుడుఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని, అలాగే జోగులాంబ గద్వాల జిల్లాకు ఇంకా మరెన్నో టైక్వాండో బంగారు పథకాలు ఇంకా మరెన్నో తీసుకురావాలని అలాగే జోగులాంబ గద్వాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మనసు నుంచి వచ్చే పిలుపు పిలుపు లోని ఆప్యాయతఆప్యాయత లో అనురాగంఅనురాగం లో అభిమానం.అభిమానం.లో ఆపేక్షత.తో కలబోసినమమతలు అన్ని ఒకచోట కలిస్తేనే అదేరాజ్ కుమార్ కు మరొకసారి హృదయ పూర్వక జన్మదిన శు భాకాంక్షలుమీ రామాంజనేయులు న్యూస్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల జిల్లా

## విద్యుత్ శాఖ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం వెహికిల్స్ ప్రారంభం






మనసాక్షి గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి మంద అశోక్విద్యుత్ సరఫరాలో ఆకస్మిక అంతరాయాలు తలెత్తినప్పుడు సత్వరం సమస్యలు పరిష్కరించి లోపాలు సవరించుటకు విద్యుత్ శాఖ సాంకేతిక సిబ్బందితోపాటు సామాగ్రిని తరలించుటకు ఏర్పాటుచేసిన ఖమ్మం కొత్తగూడెం భద్రాద్రి జిల్లాల ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం వెహికిల్స్ ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక,ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మరియు టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి తో కలిసి ఖమ్మం పట్టణంలోఎస్ ఆర్ %ఢ%బి జి ఎన్ ఆర్ కళాశాల ప్రాంగణంలో ఆవిష్కరించే కార్యక్రమంలో పాల్గొన్న వైరా డివిజన్ మధిర సబ్ డివిజన్ వెహికిల్ తో మధిర ఏడిఈ అనురాధ మరియు మధిర రూరల్ ఎర్రుపాలెం, మామునూరు ఏఈలు ఎస్. మైథిలి జి అనుష, వి గణేష్ మరియు విద్యుత్ శాఖ సిబ్బంది.




## ఇందిరమ్మ ఇండ్ల సూపర్ చెక్ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి

మనస్సాక్షి గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సూపర్ చెక్ కార్యక్రమంలో భాగంగా బోనకల్ ఎంపీడీవో రమాదేవి లబ్ధిదారుల వివరాలు అడిగి తెలుసుకుని లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కందుల పాపారావు గ్రామపంచాయతీ సెక్రటరీ మల్లవరపు శ్రీనివాసరావు యువజన కాంగ్రెస్ నాయకుడు బుంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.


## పాఠశాల విద్యాభివృద్ధి సామాజిక బాధ్యత:

### చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి పాఠశాల విద్యాభివృద్ధి సామాజిక బాధ్యత పని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన 100 రోజుల ప్రణాళిక (విద్యార్థుల విద్యాపరమైన అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఉద్దేశించిన ఒక ప్రత్యేక కార్యక్రమం)లో ఎమ్మెల్యే యాదయ్య ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే, ప్రిన్సిపాల్ శోభారాణితో కలిసి బహుమతులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలని సూచించారు. విద్యార్థులు బాగా చదివి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, సీఐ శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, విద్యా కమిటీ చైర్ పర్సన్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అవగాహన సదస్సు




జూన్ 18 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ప్రధాన కూడలిలో బిజెపి కేంద్ర ప్రభుత్వం11ఏళ్ల సంకల్ప సభ దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ నరేంద్ర మోడీ బిజెపి కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక అనేక సంక్షేమ పథకాలతో జన్ధన్ ఖాతాల ద్వారా ప్రతి పేదవానికి బ్యాంకు ఖాతా అందించడం జరిగింది,ఫోన్ పే, గూగుల్ పే వాడుతున్నారు,10 కోట్ల మంది మహిళలకు ఉజ్వల గ్యాస్ అందజేశారు,మహిళల ఆత్మగౌరవం కాపాడడానికి మరుగుదొడ్లు కట్టించారు,కిసాన్ సమాన్ నిధి కింద రైతులకు ఆర్థిక సాయం అందజేశారు,భువనగిరి జిల్లాకు ఎయిమ్స్ వైద్యశాల ఏర్పాటు చేశారు,మెడికల్ కాలేజీ కేంద్ర విద్యాలయం,పాస్పోర్ట్ కార్యాలయం,ఎంఎంటీఎస్ రైలు మార్గం అందజేశారు,అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఇస్తున్నారు, ఉచిత బియ్యం కూడా ఇస్తున్నారు, రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయం కానీ అన్నారు,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, ప్రోగ్రాం కన్వీనర్ పిసర్ తిరుమల్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు పొన్నాల చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కోశాధికారి సోమనరసయ్య,యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి,జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి,బొట్టు అబ్బయ్య, బొట్టు కృష్ణయ్య,నాగం సత్తిరెడ్డి,రాగటి మచ్చగిరి,పైళ్ల ప్రశాంత్,సైరెడ్డి చంద్రారెడ్డి,బండారు సత్యనారాయణ,లోడి వెంకటయ్య,బండ సోమయ్య,లోడి బద్రి,పొడుగు వెంకటేశం,మేడి సాగర్,కృష్ణమూర్తి,మజ్జిగ నరేష్,బొజ్జ పవన్,బబ్బురి వీరస్వామి,కోల అనిల్,ఎరుకల వాసుదేవ్, శ్రీహరి,శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు,

## ట్రాఫిక్ రూల్స్. పాటించండి.

### గద్వాల జిల్లా ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 18 (మన సాక్షి గొంతుక)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నేడు సాయంకాల సమయంలో వాహనదారుల సంరక్షణకై ట్రాఫిక్ రూల్స్ పాటించాలని.. ఎస్సై బాలచంద్రుడు అన్నారు.అలాగేఇన్సూరెన్స్ ,డ్రైవింగ్ ,లైసెన్స్ ,డ్రం కింగ్ ,డ్రైవింగ్, నంబర్ ప్లేట్లు , హెల్మెట్, మరియు వాహనం మీదా త్రీ నంబర్స్ పోకూడదు, మరియు అలాగే టూ నంబర్స్ మాత్రమే అన్నారు.ఇవన్నీ వాహనదారులు తప్పకుండ పాటించాలని తెలియపరిచారు.



## బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు పెండింగ్ బకాయిలు చెల్లించాలి

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 18 (మన సాక్షి గొంతుక)దళిత, గిరిజన పేద పిల్లలు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా చదివేందుకు ప్రవేశపెట్టిన బెస్ట్ అవైలబుల్ పథకం కింద ఏటా తెలంగాణ రాష్ట్రంలో సుమారు 26 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని ఎమ్మార్పీఎస్ గద్వాల్ జిల్లా కో కాన్వీనర్ గంజిపేట పరుశురాం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే (2023-24, 2024-25) ఆయా పాఠశాలలకు ఫీజు కింద రూ.154 కోట్ల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించ కపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసికొని పెండింగ్ లొ ఉన్న బకాయిలాను త్వరగా ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో %వీ=రూూ% గట్టు మండలం అధ్యక్షుడు బలిగేరి ఏసన్న మాదిగ, %వీ=రూూ% జిల్లా నాయకులు వినోద్ మాదిగ, బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు

## హామీలు ఇచ్చారు ఆచరణ మరిచారు

### సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి




మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుమల మండలకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు చేసి నేటికీ కూడా రేషన్ కార్డులు పెన్షన్లు మహిళా భృతి అందించకపోవడం దారుణమని తక్షణమే ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు హాలియాలో స్థానిక సుందరయ్య భవన్లో నాగార్జునసాగర్ నియోజకవర్గ మండల కార్యదర్శి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు అధికార దాహంతో అనేక వాగ్దానాలు చేసి ఆచరణలో పూర్తిగా విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. కేంద్రంలో నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కనిపిస్తానని అక్రమ సంపాదనాన్ని వెలికి తీసి ప్రతి కుటుంబానికి 15 లక్షల ఇస్తానని మాయమాటలతో మూడోసారి అందలమెక్కి ప్రభుత్వ రంగ సంస్థలలో పూర్తిగా ప్రైవేట్పరం చేస్తూ కార్మిక చట్టాల సవరణతో కార్మికుల శ్రమను దోచి కార్పొరేట్ సంస్థలకు పంచి పెడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. అక్షింతలు పసుపు కుంకాలు పంచిపెడితే ప్రజల బాధలు పోవని విద్యా వైద్యానికి పూర్తిగా ఉచితంగా అందించి ఉపాధి హామీ పథకానికి అధిక నిధులు కేటాయించి సిద్ధచిత్వాలు చేయాలని డిమాండ్ చేశారు హాలియాలో 48 సర్వే నెంబర్లు పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు గ్రామసభల ద్వారానే నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్ళ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారి ఐలయ్య చినపాక లక్ష్మీనారాయణ కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మండల కార్యదర్శులు ద్వైద శ్రీను, సైదులు, రవి నాయక్ తదితరులున్నారు.

## "రైతు భరోసా" పై అసత్య ప్రచారాలు.. పాండురంగారెడ్డి

### బిఆర్ఎస్ చేస్తున్న అసత్య ప్రచారాలపై మండిపడ్డ పాండురంగారెడ్డి

### రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)మిగులు రెవిన్యూ బడ్జెట్ తో వున్న తెలంగాణ రాష్ట్రాని తమ స్వార్థ ప్రయోజనాలకొరకు,అవినీతి అనాలోచిత అహంకార దోపిడి నిర్ణయాలతో ఆర్థికంగా రాష్ట్రాన్ని దివాలా తీయించి కుంచిత భావాలతో అసత్య ఆరోపణలతో ప్రజలను నమ్మించి తమ ఉనికిని కాపాడుకోవాలని పేక్ పేడ్ ఆర్టిస్ట్ లతో అవాస్తవాలను ప్రచారం చేయిస్తూ రైతులను రెచ్చగొట్టి లబ్ధిపొందకుండా కుట్రలకు తెరలేపిన ప్రతిపక్ష పార్టీలు ముఖ్యంగా బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య నమొద్దు అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. బుధవారం విలేఖరులకు అందజేసిన ఒక ప్రకటనలో పాండురంగా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల ఆర్థిక శ్రేయస్సు కోసం 'రైతు భరోసా' పథకం ద్వారా మరో ముందడుగు వేసింది. మూడు ఎకరాల వరకు భూమి కలిగిన రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ పథకం నిధులను జమ చేయబడింది ఈ సందర్భంగా రూ.1,551.89 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులు రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వ్యవసాయ రంగంలో స్థిరత్వాన్ని తీసుకొస్తాయి అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 16తారీఖున ప్రారంవిన రైతు భరోసా డబ్బులు రైతులందరి ఖాతాల్లో రానున్న 25 తేది వరకు రైతు భరోసా డబ్బులు జమ అవుతాయి అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బటన్? నొక్కగానే రైతుల ఖాతాల్లో భరోసా నిధులు టింగ్? టింగ్? మంటూ జమవుతున్నాయని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం ఒక చరిత్రాత్మక నిర్ణయం అని కొనియాడారు. రాష్ట్రంలో సాగులో ఉన్న 1.49 కోట్ల పైబడి ఎకరాలకు నిధులు ప్రజా ప్రభుత్వం జమచేస్తుందని అన్నారు.

## అంగన్వాడి సెంటర్ లో చిన్నారులకు పలకలు పంపిణీ

### చేసి అక్షర అభ్యాసం చేసిన లైఫ్ చేంజ్ ఫౌండేషన్ చైర్మెన్



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 18 (మన సాక్షి గొంతిక) జోగులాంబ గద్వాల జిల్లామ గంజిపేట కాలని నేడు అంగన్వాడి సెంటర్లో చిన్నారులకు 30 పలకలు పంపిణీ చేశారు అనంతరం ఆయన మరియు అంగన్వాడీ టీచర్ తలిదండ్రుల సమక్షంలో అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా లైఫ్ చేంజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరుశరాముడు మాట్లాడుతూ 3 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించండి ప్రవైట్ స్కూల్ కి దీటుగా అంగన్వాడీ స్కూల్ పనిచేస్తున్నాయి పిల్లలను ఇంటి దగ్గర ఉంచుకోవదు ప్రభుత్వం కల్పిస్తున అవకాశాలను సద్వినియోగం చేసుకోండి అని తెలియజేశారు. పిల్లల చదువు విషయంలో నిరుపేద పిల్లలకు మా సంస్థ ప్రోత్సాహం కలిగిస్తుంది స్కూల్ నోట్ బుక్స్ బ్యాగ్స్ అందజేస్తాము అని తెలియజేశారు.అనంతరం అంగన్వాడీ టీచర్ పుష్ప గారు మాట్లాడుతూ మన అంగన్వాడి సెంటర్ శిశువులకు దేవాలయం లాంటిది అన్నారు. నూతన శిశువులను అంగన్వాడి సెంటర్కు అలవడి చేసుకునే బాధ్యత మాపై 100% ఉంటుందని అన్నారు. శిశువులకు ప్రతి సంవత్సరం అక్షర అభ్యాసం జరపాల్సిందే అన్నారు. చిన్న శిశువులను మూర్తిమత్వ భావాలు సృజనాత్మకత అలాగే ఆట పాటతో అలంకరించే విద్యా ప్రమాణాలతో పిల్లలకు నేర్పుతామని వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ శిశువులకు,బాలింతలకు, కిశోర బాలికలకు, ఆహార పదార్థాలు, పాలు, గుడ్డు, అన్నం, అందజేస్తునాము అన్నారు. ఈ కార్యక్రమంలో లైఫ్ చేంజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పురుషరాముడు మరియు అంగన్వాడీ టీచర్ చిన్నారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## దళిత మహిళలపై దాడికి పాల్పడిన
# వ్యక్తులను అరెస్టు చేయాలి

ఎంఎస్ పీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ డిమాండ్......

మన సాక్షి గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి మంద అశోక్ కామేపల్లి మండల పరిధిలోని పింజరమడుగు గ్రామంలో దళిత మహిళలపై దాడులకు పాల్పడి కులం పేరుతో దూషించిన దోషులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని ఎంఎస్ పీ ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పింజరమడుగు గ్రామంలో దాడిలో గాయపడిన చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఆనంద్, లతో పాటు దాడిలో గాయపడిన మహిళలను ఎమ్మార్పీఎస్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. అధికార పార్టీ నాయకులు దౌర్జన్యంతో దళితులపై దాడులు చేయటం సరైన విధానం కాదని అన్నారు. మరోసారి దళితులపై దాడి చేయాలంటే భయపడే విధంగా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకుల దాడిలో చిప్పలపల్లి శ్రీనివాసరావు తీవ్రంగా గాయపడ్డాడని ఆయన ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.పోలీస్ అధికారులు తక్షణమే విచారణ చేపట్టి దోషులను అరెస్టు చేయాలని,లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ సీనియర్ నాయకులు పగిడిపల్లి ప్రభాకర్, మామిడాల మోహన్ రావు, ఆదూరి ప్రసాద్, కాపా ప్రసాద్ మాదిగ సింగరేణి మండలం నాయకులు ఆదెర్ల రాములు, ఉపేందర్ అంజయ్య, నాగేంద్ర బాబు శ్రీనివాస్ పాలె మదు నాయకులు కార్యకర్తలు బాధితులు తదితరులు.

## రామాంజిరెడ్డి కి శ్రద్ధాంజలి ఘటించిన
# .నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గంతిరుమలగిరి(సాగర్) మండల కేంద్రంతిరుమలగిరి గ్రామ వాస్తవ్యులుసీనియర్ నాయకులు,శాగం రామాంజీ రెడ్డి నిన్న సాయంత్రం గుండెపోటుతో మరణించటం జరిగింది. ఈరోజు వారి నివాసంలో,వారి పార్ధీవ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించిన. నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డిరామాంజీ రెడ్డి మృతి బాధాకరం అని, ఆయన మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్సీ తోపాటుమాజీ ఎంపీపీ అల్లిపెద్దిరాజు యాదవ్, మాజీ మండల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు బీవీ రమణ రాజు,కొత్తపల్లి పిఎసిఎస్ చైర్మన్ రిక్కల మధుసూదన్ రెడ్డి,పెద్ద వూర పిఎసిఎస్ చైర్మన్ గుంటక వెంకట్ రెడ్డి,నాగేండ్ల వెంకట్ రెడ్డి,శాగం రాఘవ రెడ్డి,శాగం నాగిరెడ్డి,మల్లు రవీందర్ రెడ్డి,బెడుదూరి వెంకట్ రెడ్డి,పగడాల సైదులు యాదవ్,కూన్ రెడ్డి కృష్ణ రెడ్డి,తేరా రాఘవ రెడ్డి,రిక్కల వెంకట్ రెడ్డి,రిక్కల రామకృష్ణ రెడ్డి,కర్నాటి సైదిరెడ్డి,తెనాలి సుధాకర్ రెడ్డి,రాంబాబు,జీవన్,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.








## భట్టి పనితీరు భేష్ విద్యుత్ వ్యవస్థలో
## కొత్త టెక్నాలజీ తో గణనీయ మార్పులు

మన సాక్షి గొంతుకన్యూస్/ మధిర ప్రతినిధి మందా అశోక్రాష్ట్ర విద్యుత్ పంపిణీ వ్యవస్థలో సరికొత్త టెక్నాలజీతో గణనీయమైన మార్పులు తీసుకొచ్చిన ఉప ముఖ్యమంత్రి మరియు విద్యుత్ శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క పనితీరును కాంగ్రెస్ నాయకుడు బీపీ నాయక్ కొనియాడారు. జానకీపురం సబ్‌స్టేషన్‌లో ఫాల్ట్ పాసేజ్ ఇండికేటర్స్ మరియు రియల్ టైమ్ ఫీడర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ వ్యవస్థలు టీజీనపీడీసీల్ మరియు టీఎస్ ఎన్పీడీసీఎల్ వంటి విద్యుత్ సంస్థలలో ఆధునిక సాంకేతికతను అవలంబించి, విద్యుత్ సరఫరా, వినియోగం మరియు డౌన్‌టైమ్ సమస్యలను రియల్ టైమ్‌లో పర్యవేక్షించడానికి ఉపయోగపడతాయని బీపీ నాయక్ తెలిపారు.ట్రాన్స్‌మిషన్ లైన్‌ల ఆరోగ్య పరీక్ష మరియు పనితీరును రియల్ టైమ్‌లో పర్యవేక్షించేందుకు అధునాతన బాట్‌లను, అలాగే ఆటోమేటిక్ డిటెక్షన్ సిస్టమ్‌లను ఉపయోగిస్తున్నారు. ఇవి ఫీడర్‌లోని దెబ్బతిన్న లేదా తప్పిదంగా ఉన్న భాగాలను స్వయంచాలకంగా గుర్తించి, వేగవంతమైన మరమ్మత్తులకు దోహదపడతాయని ఆయన వివరించారు. ఈ సాంకేతిక మార్పులు విద్యుత్ వ్యవస్థను పటిష్టం చేస్తున్నాయని, రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని బీపీ నాయక్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, వడ్డే నారాయణ రావు, మండల అధ్యక్షుడు గాలి దుర్గా రావు, మాజీ జెడ్పీటీసీ సుధీర్ బాబు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ సాంకేతిక ఆవిష్కరణలు రాష్ట్ర విద్యుత్ శాఖలో సమర్థవంతమైన సరఫరా మరియు నిర్వహణకు దోహదపడుతున్నాయని, భట్టి విక్రమార్క నాయకత్వంలో ఈ మార్పులు సాధ్యమయ్యాయని బీపీ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

# మహేశ్వరం మండల రైతులను
# మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)మహేశ్వరం మండల రైతుల కోసం బీఆర్ఎస్ పార్టీ తరుపున మేము విన్నమించేది హెచ్చరించేది ఏమనగా మా మహేశ్వరం మండలం లోని రైతుబందుకు అర్హులైన రైతుల మొత్తం 13,470 మంది గాను వ్యవసాయ యోగ్యమైన భూమి 19,817 ఎకరాల భూమి కలదు. గత ప్రభూత్వం ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా అంటే ఖరీఫ్, రవీ పంటలకు గాను క్రమం తప్పకుండా ఎకరానికి రూ 5,000/- చొప్పున రైతుల ఖాతాలో జమచేయడం జరిగింది. కాని ఈ ప్రభత్వం వచ్చిన రెండు సంవత్సరాల నుండి ఏ ఒక్క రైతుకు రైతుబందు ఇచ్చిన పాపాన పోలేదు. మరియు ఎలాంటి ఆంక్షలు లేకుండ మొత్తం రైతులకు రైతుబందు ఇస్తానని ప్రగల్బాలు పలికి మా యొక్క మహేశ్వరం మండలాన్ని మినహాయిస్తూ పథకాన్ని కొనసాగిస్తామని చెప్పడం హస్యాస్పందంగా ఉంది.. ఈ పభూత్వం రైతు వ్యతిరేక విదానాలను కొనసాగిస్తే రెతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికార పార్టీ నాయకులను, కార్యకర్తలను అధికారులను గ్రామాలలోతిరుగనివ్వబోమని హెచ్చరిస్తూ మహేశ్వరం మండలం లోని మొత్తం 13.470 మంది రైతుల ఖాతాలకుగాను,19,817 ఎకరాలకు రైతుబందు వేసేవరకు యావత్ మహేశ్వరం మండల రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూ ఉంటామని ఒకవేళ మీరు ఇలాంటి రైతు వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభూత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ పథకం ద్వారా కేవలం మహేశ్వరం మండల రైతులకు వందల కోట్ల రూపాయలు బకాయి పడ్డారు. ఈ రోజున రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తూ ఈ రోజు మొదలుకొని రెండు రోజలలలో రైతుబందు మొత్తాన్ని రైతుల ఖాతాలో వేయని మెడల వ్యవసాయ కార్యాలయాన్ని తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని మహేశ్వరం రైతుల పక్షాన హెచ్చరిస్తున్నాము... కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ వైస్ చైర్మన్ దేవరపల్లి.వెంకటేశ్వర రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్.రాజు నాయక్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల.చెంద్రయ్య ముదిరాజ్, పోతర్ల,అంబయ్య, స్వర్ణగంటి.ఆనందం, మునగపాటి. నవీన్, కొత్తపల్లి.దేవరం, దేవుల నాయక్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఆదిల్ అలీ, పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని.ప్రభాకర్, మాజీ సర్పంచులు కొర్పోల్ ప్రభాకర్ రెడ్డి, బండారి.పాండు, సిల్వా రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రాయప్ప, మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్, గ్రామ శాఖ అధ్యక్షులు దుడ్డు.కృష్ణ యాదవ్, శివ, బొల్లు శ్రీశైలం, వంగూరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు...

# ఊరికో బస్సు.. ఇంటికో దీపం నినాదంతో
# కాంగ్రెస్ అభివృద్ధికి బాటలు వేసింది



మహిళల 186 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలకు ఆర్థిక శాఖ 6,210 కోట్లు చెల్లించింది ఏమైపోతుందో అనుకున్న



ఆర్టీసీని లాభాల బాట పట్టించాంమహిళలతో బ్యాటరీ బస్సులు కొనుగోలు చేయించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం ఆర్టీసీ స్థలాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయండి మధిర బస్ స్టాండ్ శంకుస్థాపన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పాల్గొని మాట్లాడుతూఊరికో బస్సు, ఇంటికో దీపం పేరిట నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి కాలం నుంచి రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు వేసామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో 10 కోట్లతో నిర్మించనున్న బస్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, 10 కొత్త బస్సుల ప్రారంభం అనంతరం ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు. ఊరికో బస్సు నినాదంతో రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని, కరెంటు లేని ఇల్లు ఉండదని ఇంటికో దీపం పేరుతో ప్రతి ఇంట్లో విద్యుత్ వెలుగులు విరజిమ్మలనేది కాంగ్రెస్ ప్రభుత్వాల సిద్ధాంతం అన్నారు. నేటి వరకు ఈ విధానాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నాం అన్నారు. గత పది సంవత్సరాలపాటు అధికారంలో ఉన్నవారు ఆర్టీసీని నిర్లక్ష్యం చేశారని అన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ తక్కువ ధరతో సామాన్యునికి రవాణా సౌకర్యం కల్పించే ఎర్ర బస్సును ఆర్టీసీని నిలదొక్కుకునేలా ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టింది అన్నారు. నిజంగా ప్రజల పట్ల నిబద్ధత, ఆలోచన ఉన్నవారే ఈ తరహా ఆలోచన చేస్తారు అన్నారు. ఆర్టీసీని లాభాల బాట పట్టించేందుకు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ నిత్యం కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం అభినందించారు. ఏమైపోతుందో అనుకున్న ఆర్టీసీని ప్రజా ప్రభుత్వం లాభాల బాట పట్టించిందని, జనాభాలో సగభాగమైన మహిళలను గౌరవించుకునేందుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించామన్నారు. రాష్ట్రంలోని మహిళలు. ఒక మూల నుంచి మరో మూలకు బడి గుడి ఆసుపత్రి, మహిళా కూలీలు పొలాలకు వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అరగంటలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో మహిళలకు 186 కోట్ల జీరో టికెట్లు జారీ చేయగా 6,250 కోట్లు ఆర్థిక శాఖ ఆర్టీసీకి చెల్లించాల్సి ఉండగా ఇందులో ఇప్పటికే 6,210 కోట్ల రూపాయలు ఆర్టీసీకి చెల్లించాం అన్నారు. మహిళల ఉచిత ప్రయాణాలతో ఆర్టీసీ బస్సులు నిండుగా పూర్తి సామర్థ్యంతో రాష్ట్రంలో తిరుగుతున్నాయి అన్నారు. ఆర్టీసీకి ఆదాయం కల్పించడంతోపాటు మహిళలను మహాలక్ష్మి లుగా గౌరవించుకుంటున్నామని డిప్యూటీ సీఎం తెలిపారుమారుతున్న కాలానికి అనుగుణంగా బస్సులు బస్టాండ్లు ఆధునికీకరణ జరుగుతున్నాయని తెలిపారు. మధిర బస్టాండ్ పరిసరాల్లో నీళ్లు నిలబడుతున్నాయని చెప్పగానే రవాణా శాఖ మంత్రి నివేదిక తెప్పించుకొని ఆర్టీసీ బోర్డులో ప్రవేశపెట్టి పది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ కు మధిర నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. అత్యాధునిక వసతుల తో, నాణ్యతతో మధిర బస్టాండ్ పనులు త్వరితగతిన పూర్తి కావాలని డిప్యూటీ సీఎం అన్నారు. మధిర లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి, ఆర్టీసీ డిపో డ్రైనేజీని అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు. మధిర నియోజకవర్గ అభివృద్ధికి బస్టాండ్ ఆయూ పట్టు అన్నారు. బ్యాటరీతో నడిచే 600 బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చాం, రాబోయే రోజుల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకుల నుంచి లింకేజీ ఇప్పించి, బస్సులు కొనుగోలు చేయించి, ఆ బస్సులను ఆర్టీసీకి లీజుకు ఇప్పించి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆర్టీసీ సంస్థ భవనాలపై సోలార్ ఉత్పత్తికి రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసుకొని సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.

# మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా షార్ప్ కిడ్స్ ఫ్రీజోన్ స్కూల్' ప్రారంభం



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నంది హిల్స్లో షార్ప్ కిడ్స్ ఫ్రీజోన్ స్కూల్ను బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి సబితాఇంద్రా రెడ్డి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు నిర్మాణానికి బలమైన పునాది వేయాలన్న సంకల్పంతో ఈ స్కూల్‌ను ఆధునిక పద్ధతుల్లో ప్రారంభించడం హర్షనీయమని ఆమె పేర్కొన్నారు. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే ఇలాంటి పాఠశాలలు ఓ సానుకూల మార్పుకు దోహదపడతాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంస్థ నిర్వాహకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎడ్యుకేషన్ డైరెక్టర్ ని కలిసిన టిఎస్ఎస్ఓ రాష్ట్ర నాయకుడు రమేష్ గౌడ్



మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ లింగయ్య ని కలిసినటువంటి తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం (టిఎస్ఎస్ఓ)రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట రమేష్ గౌడ్ తెలంగాణలో ప్రవేట్ విద్యను వ్యాపారంగా చేస్తున్నటువంటి కార్పొరేట్ విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని . మరియు విద్యా హక్కు చట్ట ప్రకారం పాఠశాలల ముందు ఉన్నటువంటి టెక్నో టాలెంట్ గ్రామర్ వీటిని వెంటనే తొలగించాలని విద్యాహక్కు చట్టం సెక్షన్ 17 ప్రకారం బాలలను శారీరకంగా మానసికంగా ఇబ్బంది పెట్టకూడదని చెబుతున్న ఆదివారం స్కూలు నడుపుతున్న మండల ఎంఈఓ మరియు డీఈఓ గార్లకు చెప్పిన లాభం లేకపోయింది .పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రి మేరకు విద్యార్థి సంఘం అనేకసార్లు రెడ్ హ్యాండెడ్ గా ఎంఈఓ లకు బుక్స్ అమ్ముతున్నటువంటి స్థలం చూపించడం జరిగింది . తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి డీఈఓ గార్లకు కూడా అనేకమార్లు విన్నవించుకోవడం కూడా జరిగింది చూసి చూడనట్లు వివరిస్తున్నటువంటి పరిస్థితిమధ్యతరగతి కుటుంబాల యొక్క ఆశలను ఆసరాగా చేసుకుని లక్షల రూపాయల దోపిడీ చేస్తున్నటువంటి ప్రైవేట్ వ్యవస్థను కట్టడి చేయాల్సిందిగా మరియుహైదరాబాద్ జిల్లా రంగారెడ్డి వనపర్తి మహబూబ్నగర్ నాగర్ కర్నూల్ జిల్లాలో ఈ యొక్క విద్యాసంస్థలు చట్టానికి విరుద్ధంగా అక్రమంగా మధ్యతరగతి కుటుంబాల నుంచి లక్షల రూపాయలను స్పెషల్ క్లాస్ లని దోచుకున్నటువంటి పరిస్థితి తమరు ఇప్పటికైనా మధ్యతరగతి కుటుంబాల యొక్క పిల్లల మీద దయ ఉంచి డీఈఓ గార్లకు చాలా స్పష్టమైనటువంటి ప్రైవేట్ స్కూళ్ల పట్ల ఆదేశాలు ఇవ్వగలరని తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ కోరుతుంది యాదగిరి లక్ష్మణ్

## శ్రీరామ కాలనీ జేఏసీ చైర్మన్‌గా కపిల్ గౌడ్ (వివేకానంద గౌడ్) ఎంపిక



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన జలపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీరామ కాలనీలో జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఏర్పాటు చేయబడింది.ఈ కమిటీలో చైర్మన్‌గా మాజీ ఎంపీటీసీ కపిల్ గౌడ్ (వివేకానంద గౌడ్)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కపిల్ గౌడ్ మాట్లాడుతూ:-శ్రీరామ కాలనీ ఏర్పడిన నాలుగు దశాబ్దాలు గడిచినా ఇప్పటికీ అభివృద్ధి పరంగా అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. కాలనీలో మౌలిక సదుపాయాల పునరుద్ధరణ, డ్రైనేజ్,రోడ్లు,లైటింగ్ వంటి అంశాల్లో పురోగతి సాధించేందుకు ఈ జేఏసీ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.జూన్ 21 శనివారం రోజున కమిటీ సభ్యుల ఎంపిక జరగనున్నట్లు పేర్కొన్నారు.కాలనీ అభివృద్ధి కోసం ప్రతి నివాసదారుడి భాగస్వామ్యంతో పని చేస్తామని,ఎక్స్ ఆర్మీ వాసు బాబు సూచనలతో అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజలకు ఉపయుక్తమైన కార్యక్రమాలు చేపడతామని చైర్మన్ కపిల్ గౌడ్ తెలిపారు.

## మీర్పేట్ ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల మరియు జూనియర్ కళాశాలను బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో సాన్నిహితంగా మాట్లాడిన



ఎమ్మెల్యే పిల్లల అభిప్రాయాలు, అవసరాలు తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలపై ఆసక్తి చూపుతూ, ఉపాధ్యాయులతో కలిసి శిక్షణా విధానాలపై సమీక్ష నిర్వహించారు.పిల్లలతో కలిసి ఓ హర్షాతిరేక వాతావరణాన్ని సృష్టించిన ఎమ్మెల్యే, వారందరికీ స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్శనలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడమాస శ్రావణంలోబోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకుందాం :

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



(మన సాక్షి గొంతుక) జూన్ 18 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి బోనాల పండుగ ఉత్సవాల ఏర్పాట్ల నిధులకోసం దరఖాస్తుల స్వీకరణ.తెలంగాణలో విశేషమైన ఆధ్యాత్మిక ఉత్సవంగా బోనాల పండుగను ప్రతి ఏటా ప్రజలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. ఈ ఉత్సవాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అమ్మవారి ఆలయాలకు నిధులు మంజూరు చేస్తోందని ఆయన తెలిపారు.అర్హత (రిజిస్ట్రేషన్) కలిగిన ఆలయ కమిటీలకు నిధుల కోసం దరఖాస్తులను ఈ నెల 25వ తేదీలోగా చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్వీకరిస్తున్నామని పేర్కొన్నారుదరఖాస్తుతో పాటు కమిటీ లెటర్‌ప్యాడ్,బ్యాంక్ ఖాతా వివరాలు సభ్యుల ఆధార్ కార్డు ప్రతులు ఆలయానికి సంబంధించిన 3 ఫొటోలు.ప్రతీ కాపీ పై కమిటీ స్టాంపు ముద్రించి జతపరచాలని సూచించారు.

## టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ఎంపికైన ఝాన్సీ రెడ్డి కి శుభాకాంక్షలు...

తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్...



మన సాక్షి గొంతుక /తొర్రూర్ జూన్ 18. తొర్రూర్ డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ %ఉ% తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టిపిసిసి) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గా ఎంపికైన శుభ సందర్భంగా, తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్(టీజేఏ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్, ఝాన్సీ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మాట్లాడుతూ.. ఇలాంటి ఉన్నత పదవులు మరెన్నో అధిరోహించి పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు అమూల్యమైన సేవలు అందించాలని కోరారు.

## ఎమ్మెల్యే కోలుకోవాలని సమ్మక్క, సారక్కలకు ప్రత్యేక మొక్కులు



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ప్రజా నాయకుడు ఆపద బంధువుడు జనగామ అభివృద్ధి ప్రదాత జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని,సమ్మక్క సారక్క అమ్మవార్ల ఆశీర్వాదం ఉండాలి అని మేడారంలో బచ్చన్నపేట మండల ఎంపీటీసీల పోరం మండల మాజీ అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్ కొబ్బరికాయలు కొట్టి, మొక్కులు చెల్లించారు. అమ్మవారిని దర్శించుకుని, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకొని ప్రజల్లోకి రావాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి ,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలకు ఫర్నిచర్ అందజేత...

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బ్రచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి జడ్పీ పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో విద్యనభ్యసించిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు అదే పాఠశాలకు బుధవారం రూ. 25 వేలు విలువచేసే స్టేజి బెంచిలు, డాయస్ లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు దాతల సహకారం మురువలేనిదన్నారు. పూర్వ విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పోతుల అంజయ్య గౌడ్, వద్దుల అంబాదాస్, మామిడాల దుర్గ ప్రసాద్, చల్ల సంతోష్ రెడ్డి ఉపాధ్యాయులు శైలజ, సత్యనారాయణ, భిక్షపతి, రాజేశ్వరి, ప్రభాకర్, యాకుబ్ రెడ్డి, కృష్ణ పిఈటి ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆపద్బాంధవుడు పోతుల రాములు యాదవ్

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ,పోచన్నపేట గ్రామంలో నిరుపేద కుటుంబాలకు, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు, సామాజికవేత్త పోతుల రాముల యాదవ్ మరో కుటుంబానికి అండగా నిలిచారు. ఇటీవల మృతి చెందిన నూనె. పోచమ్మ కుటుంబానికి, కొరిమి రామయ్య కుటుంబానికి ఆర్థిక సాయం ఒక్కొక్క కుటుంబానికి రూపాయలు 5000



రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలోనే అసలైన సంతృప్తి ఉందని రానున్న రోజుల్లో గ్రామంలో నిరుపేద కుటుంబాలకు మరింత సేవా కార్యక్రమాలు చేయడానికి ముందు ఉంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న మా ఇంటికి వచ్చి ఆర్థిక సాయం అందించిన పోతుల రాములు యాదవ్ గారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు రామచంద్ర . బుడిగే. వస్పరి. నరసింహులు. శ్రీపతి అనిల్ కుమార్. కోక్కల కొండ. లింగయ్య. నీల పాపయ్య. కోక్కల కొండ. సిద్దయ్య. బోయిని నరసయ్య. గుండాని. సిద్ధులు. మామిడి ఐలయ్య. గద్ద సత్యనారాయణ. కొప్పు నర్సింలు. నూనె మల్లయ్య. నూనె ఎల్లయ్య మన రాసి నరసయ్య. నూనె కిష్టమ్మ నూనె ఎల్లమ్మ పోచయ్య పెద్దమనిషి మల్లయ్య. పేర్ల సాయిలు. మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## నిరుపేదల సొంతింటి కల నెరవేరుతున్న వేళ....

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం నిరుపేదల ఇంటికలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న అన్నారు. జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలం, కట్కూర్ గ్రామంలో పలువురి ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేసి ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లా నాగుల శ్వేతా వెంకన్న మాట్లాడుతూ గత పది సంవత్సరాల లో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఒక్క నిరుపేద కుటుంబాలకు కూడా ఇల్లు ఇవ్వలేకపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం నిరుపేదల ఇంటికలను నెరవేరుస్తుందని ఇది నిదర్శనం అని అన్నారు. చెప్పిన విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని, రైతుల కోసం రైతు భరోసా నిధులను విడుదల చేసిందని తెలియజేశారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు., ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా నాయకుడిజన్మదినవేడుకలు



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ప్రజా నాయకుడు, జననేత, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి శాలువలతో సన్మానించి




పుష్పగుచ్చం అందించి టపాసులు పేల్చి అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా కొమురవెల్లి మల్లన్న ను దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అనంతరం నాయకులతో కలిసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తల నాయకుల అభిమానం గొప్పదని, వారితో ఎప్పటికీ ఇలాగే జన్మదిన వేడుకలు జరుపుకుంటానని ఎప్పటికీ అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందే విధంగా కృషి చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో మండలంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి, విజయ పథకాన్ని ఎగరేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి సి సి మెంబర్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగాం జిల్లా కార్యదర్శి చిత్రా హనుమంత రెడ్డి, బచ్చన్నపేట మండల ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు ,మండల యూత్ ప్రెసిడెంట్ ఎద్దు హరీష్, మాజీ ఎంపీటీసీ నీలా రమేష్, మండల కోశాధికారి ఉపేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నల్ల మహేందర్, మ్యాకల రమేష్, కొండ స్వామి ప్రచార కార్యదర్శి రంగు అశోక్, చెవుల రాజేష్, అఖిల్ మాల,వద్ది ఎల్లయ్య చింతల కర్ణాకర్, గంగారబోయిన ఐలయ్య,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గొ్రరెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా

# 3వ మహాసభలను జయప్రదం చేయండి...

### జీఎంపీఎస్ తొ్రర్రూరు మండల అధ్యక్షులు ఎద్దు ఐలయ్య...



మన సాక్షి గొంతుక /తొ్రర్రూరు జూన్ 18.గొ్రరెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా 3వ మహాసభలను గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిఎంపిఎస్ తొ్రర్రూరు మండల అధ్యక్షులు ఎద్దు ఐలయ్య, మండల కోశాధికారి మేకల మధు లు పిలుపునిచ్చారు. బుధవారం తొ్రర్రూరు మండలం మదూరు గ్రామంలో గొ్రరెలు మేకల పెంపకం దారుల సంఘం జిఎంపిఎస్ మహబూబాబాద్ జిల్లా 3వ సభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎద్దు ఐలయ్య, మేకల మధు లు సంయుక్తంగా మాట్లాడుతూ..గొల్ల కురుమలకు గొ్రరెల పంపిణీ చేస్తానని గత కెసిఆర్ ప్రభుత్వం ఒక విడత పంపిణీ చేసి రెండో విడత పంపిణీ చేయకుండా మోసం చేసినందుకే గత కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించుకుంటే ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కేసీఆర్ బాటలోనే నడుస్తుందని ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి ఎన్నికలలో ఇచ్చిన హామీ గొల్ల కురుమలకు రెండో విడతగా 2 లక్షల రూపాయల నగదును లబ్ధిదారుల వ్యక్తిగత ఎకౌంట్లో వేస్తానన్న హామీని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనియెడల గొల్ల కురుమలందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడ బోమని హెచ్చరించారు. ఈనెల 22 ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న 3వ మహాసభలను గొర్ల కాపర్లు గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొ్రరెలు మేకల పెంపకం దారుల సంఘం నాయకులు గజ్జి యాకయ్య, తోకల మల్లయ్య, జీ. నర్సయ్య, మందపూరి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్పిఆర్డి పోరాటం ఫలితంగా వికలాంగుల

# సహాయ పరికరాల దరఖాస్తు గడువు పొడిగింపు

**రాష్ట్ర నాయకులు టి. వరమ్మ, కె. వెంకట్, ఎం. అడివయ్య, ఆర్. వెంకటేష్ నేతృత్వంలో ప్రభుత్వం స్పందన రంగారెడ్డి జిల్లా నుంచి భుజంగ రెడ్డి, ఆశన్న గారి కృతజ్ఞతలు ప్రకటింపు**



షాద్ నగర్ /జూన్ 18(మన సాక్షి గొంతుక :వికలాంగుల హక్కుల కోసం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డీ) రాష్ట్ర స్థాయి నేతలు చేపట్టిన నిరంతర పోరాటాల ఫలితంగా, రాష్ట్ర ప్రభుత్వం సహాయ పరికరాల దరఖాస్తు గడువును ఈ నెల 27 వరకు పొడిగించింది.ఇటీవల ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గడువు జూన్ 18తో ముగియనున్నదిగా ప్రకటించడంతో, అనేక మంది వికలాంగులు ఇంకా దరఖాస్తు చేయకముందే గడువు ముగియనున్నట్లు తెలుసుకొని ఆందోళనకు గురయ్యారు.ఈ నేపథ్యంలో ఎన్‌పిఆర్‌డీ గౌరవాధ్యక్షురాలు టి. వరమ్మ, రాష్ట్ర అధ్యక్షుడు కె. వెంకట్, ప్రధాన కార్యదర్శి ఎం. అడివయ్య, రాష్ట్ర కోశాధికారి ఆర్. వెంకటేష్ నేతృత్వంలో టీవీసీసీ చైర్మన్ ముత్తినేని వీరయ్య, వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి. శైలజ లకు వినతిపత్రాలు అందజేయడం, వివిధ జిల్లాల్లో కలెక్టర్లకు వినతులు అందించడం జరిగింది.అంతేకాక, జూన్ 17న హైదరాబాద్‌లో వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రభుత్వం దృష్టిని ఆకర్షించి, నిబంధనలు సడలించేందుకు కారణమయ్యారు.ఈ విజయంపై రంగారెడ్డి జిల్లాకి చెందిన వికలాంగుల నేతలు భుజంగ రెడ్డి,మాట్లాడుతూ పోరాటమే పరిష్కారానికి దారి తీసింది. ఇది మనందరి సాధన విజయంగా చరిత్రలో నిలిచిపోతుంది. రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం.” అని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎన్‌పిఆర్‌డీ రాష్ట్ర కమిటీ గడువు పొడిగింపును సద్వినియోగం చేసుకోవాలని వికలాంగులకు విజ్ఞప్తి చేస్తోంది. త్వరలోనే దరఖాస్తులు పూర్తి చేయాలని సూచిస్తోంది.



## పాల్వాయి గ్రామంలో రోడ్డు ప్రమాదాల

# నివారణకై అవగాహన సదస్సు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల అనుసారంగా పాల్వాయి గ్రామంలో పలు సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోని భాగంగా ఇక్కడికి వచ్చినటువంటి పలువురు ఆఫీసర్లు పలు సమస్యలపై ప్రజలకు అర్థమయ్యేలా సంక్లిప్తంగా వివరించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా గుర్రంపోడు మండల ఎస్సై పసుపులేటి మధు ఈ సదస్సును ఉద్దేశించి ముందుగా చిన్నపిల్లలకు బైకులు ఇవ్వడం మరియు మొబైల్ ఇవ్వడం ద్వారా జరిగే అనార్థాల గురించి తెలియజేశారు. మైనర్ పిల్లలకు బైక్ ఇచ్చి ఏమైనా జరగరానిది జరిగితే వారితోపాటు ఇచ్చినటువంటి ఆ పిల్లల తల్లితండ్రులకు కూడా శిక్షావర్తిస్తుందని తెలియజేశారు. అలాగనే గ్రామాలలో గంజాయి వంటి చెడు వ్యసనాలకు బానిసలై ఏలాంటి అగత్యాలకు పాల్పడిన ముందుగా గ్రామపంచాయతీ పోలీస్ ఆఫీసర్ అయినటువంటి కిరణ్ కి తెలియజేయాలని తెలిపారు. గ్రామాలలో జరిగేటటువంటి చిన్న చిన్న గొడవలకు ఏమైనా ఉంటే మన గ్రామంలో సద్దుమణిగేలా చూసుకోవాలి దాన్ని పెద్దగా చేసుకుని మనస్పార్థాలు తెచ్చుకొని పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగడం సమయం వృథా అవుతుందని తెలియజేశారు.అందరు కలిసిమెలిసి ఉంటే గొప్ప విజయాన్ని సాధించవచ్చు అని తెలిపారు. అలాగనే త్వరలో దాతల సహకారంతో గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని అనుకున్న దానికంటే ఎక్కువ మంది పాల్గొని విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఎస్సై పసుపులేటి మధు, పాల్వాయి గ్రామ పోలీస్ అధికారి కిరణ్, కోర్టు కానిస్టేబుల్ శ్రవణ్, జాగృతి పోలీస్ కళాబృందం సభ్యులు రాజు, చంద్రశేఖర్, పురుషోత్తం, మురళి, సత్యం మరియు గ్రామ పెద్దలు, మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కృషికి ఫలితం

# అభివృద్ధి పథంలో శంషాబాద్



మన సాక్షి గొంతుక /రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలానికి, శంషాబాద్ మున్సిపాలిటీకి అభివృద్ధి జాతకరేఖ మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతో, ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కృషితో మండలంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు మంజూరయ్యాయి. గతంలో బూరుజుల్లాంటి సమస్యలతో బాధపడిన ప్రాంతాలు ఇప్పుడు అభివృద్ధి పనులతో కొత్త ఊపందుకున్నాయి.శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణం, బీటీ రోడ్ల విస్తరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుతో పాటు పారిశుద్ధ్య పనులు వేగంగా కొనసాగుతున్నాయి. అంతేకాదు, ప్రజలకు అవసరమైన అంగన్‌వాడీ భవనాలు, సముదాయ భవనాలు, కాలనీల్లో వీధిదీపాలు, వాటర్ పైపులైన్లు వంటి సదుపాయాలపై కూడా నిధులు వినియోగించబడుతున్నాయి.ప్రతి గ్రామానికి చేరువగానే అభివృద్ధిని తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ముఖ్యంగా ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందించడం ద్వారా ప్రభుత్వం సానుభూతి చూపుతోందని ప్రజల అభిప్రాయం. ఇప్పటికే అనేక కుటుంబాలకు ఎల్ఓసీలు మంజూరయ్యాయి. శంషాబాద్ మండలంతో పాటు నార్సింగ్, రాజేంద్రనగర్ పరిధిలోని ఇతర ప్రాంతాల్లో కూడా అభివృద్ధి పనులకు వేగం వచ్చింది.ఈ మేరకు నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఆలోచనలతో మరియు సీఎం సహకారంతో ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. ప్రజలకు అవసరమైన ప్రతీ అంశంపైనా తక్షణ స్పందనతో పరిష్కారమవుతోంది. అభివృద్ధి శాశ్వత లక్ష్యంగా పనిచేస్తున్న నాయకత్వం ఇది,” అని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించడంతో నియోజకవర్గ ప్రజల్లో విశ్వాసం పెరిగిందని స్థానికులు అంటున్నారు. అభివృద్ధి పనుల పర్యవేక్షణలో, ప్రతీ చిన్న అంశం మీద ప్రకాశ్ గౌడ్ తీసుకుంటున్న శ్రద్ధ అభినందనీయమని పేర్కొన్నారు.



## జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను

# వేగంగా పూర్తి చేయాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులు వేగవంతంగా చేయాలని, బేస్మెంట్ లెవెల్ వేగవంతం చేయాలని, బేస్మెంట్ లెవల్ పూర్తయిన వాటికి బిల్లును చెల్లించాలని అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్లు గ్రామ, మున్సిపల్ పరిధిలో పారిశుధ్యం పై, వనమహోత్సవం కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 56.33 శాతం ఇండ్ల గ్రౌండింగ్ అయ్యాయని, 43 శాతం ఇంకా కావలసి ఉందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. జూన్ 25 వరకు ఎలాంటి ఇండ్లు పెండింగ్ లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అతి బీద కుటుంబం మహిళకు బ్యాంక్ లింక్ రుణాలు మంజూరు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి అయిన 15 రోజులలో రెంటల్ లెవెల్ కు వెళ్లే విధంగా పనిచేయాలని తెలిపారు. ఈనెల 25 లోపు ఇంకా ప్రారంభించని ఇండ్ల జాబితాను రద్దుచేసి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని అన్నారు. ఇప్పటి వరకు తక్కువ గ్రౌండ్ చూపించిన మొయినాబాద్, నార్సింగ్ ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల మున్సిపాలిటీల అధికారులను వెంటనే చేయించాలని లేనియెడల తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇండ్ల నిర్మాణంలో ఇసుకకు సంబంధించి అందుబాటులో ఉన్న ఇసుకను ఎక్కడి నుంచైనా తీసుకోవచ్చు అని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామ మున్సిపల్ పరిధిలో ఈనెల 20 నుండి 28 వరకు పారిశుద్ధం పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రైన్లు క్లీన్ చేయించి రోడ్లకు ఇరువైపుల పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీరు కలుషితం కాకుండా లీకేజీ లేకుండా చూడాలని గ్రామపంచాయతీ మున్సిపల్ లలో అన్ని గుంతలు కల్వర్టులు పూడ్చాలని గ్రామాలలో వీధి దీపాలు లేని ప్రాంతాల్లో కొత్తవి ఏర్పాటు చేయాలని, ఈ విషయంపై పెద్ద ఎత్తున స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీన్ని పరిశీలించుటకు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సంగీత, జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి రామారావు, డిపిఓ సురేష్ మోహన్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి నవీన్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి కేషరామ్, పిడి హౌసింగ్ హనుమంతు నాయక్, గ్రామీణ అభివృద్ధి శాఖ పిడి శ్రీలత మెప్మా పిడి మల్లీశ్వరి, డిఈఓ సుశీందర్రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం

## పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం అందించాలి

### మంచాల మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మంచాల మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ మల్లేష్ అన్నారు. మంచాల మండలంలోని ఎల్లమ్మ తండా యుపిఎస్ పాఠశాలలో మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ మల్లేష్ బుధవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థినులతో కలిసి తిన్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని అన్నారు. నాణ్యమైన ఆహారాన్ని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం చేయాలని జయమ్మ సూచించారు. మెరుగైన విద్యను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ , ఉపాధ్యాయురాలు లలిత , అంగన్వాడీ టీచర్లు , విద్యార్థులు పాల్గొన్నారు

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఏ కె ఫౌండేషన్ చైర్మన్,

## హైకోర్ట్ న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్





మన సాక్షి గొంతుక ప్రతి నిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నామని సుధాకర్, విద్యుత్తు ఉద్యోగి కొండల్ మరియు ఆనంధ్ మాతృమూర్తి నామని ఎల్లమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఏ కె ఫౌండేషన్ చైర్మన్, హైకోర్ట్ న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ ఈ కార్యక్రమంలో వారితో పాటు బిసి సెల్ నాయకులు కుకడాల ఆంజనేయులు,సాయిబృందవన్ కాలనీ అధ్యక్షులు అలుగుల శ్రీనివాస్ రెడ్డి, బిల్డర్ ఆశోక్, సీనియర్ నాయకులు కోట చౌదరి,ఆవుల బిక్షం,బరపటి సైదులు, టీచర్ మేదరి దేవేందర్, అంజి రెడ్డి, యువ నాయకులు బండి రమేష్, శివ ముదిరాజ్, గంగుల ఆంజనేయులు యాదవ్, మన్నెం కోటి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన రేషన్ కార్డు లు ,

## ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ

# చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు

పెద్దపల్లి ప్రతినిధి :జూన్ 18( మన సాక్షి గొంతుక ) ఓదెల మండలం రూపు నారాయణపేట గ్రామంలో బుధవారం రోజున 33 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల ను అందజేసి నూతన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసిన ఎమ్మెల్యే విజయ రమణారావు అనంతరం పో త్కపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన లు ప్రారంభోత్సవ లు చేసి తదుపరి ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసి లబ్ధిదారులకు పట్టాలను ఎమ్మెల్యే విజయ రమణారావు చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ దిరాజ్ , ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు ,

## ఇబ్రహీంపట్నం నూతన

# సీఐ గా ఎం మహేందర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం నూతన సీఐ గా ఎం మహేందర్ రెడ్డి నియమితులైనట్లు రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు ఆర్డర్ జారీ చేశారు. మహేందర్ రెడ్డి గతంలో భువనగిరి స్పెషల్ బ్రాంచ్ లో పని చేశారు. రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ఇబ్రహీంపట్నం సీఐ ఐ. జగదీష్ ను సిసిఎస్ ఎల్బినగర్ కు బదిలీ చేస్తూ రాచకొండ కమీషనర్ జి. సుధీర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు.